క్లుప్తంగా

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



పెంట్లవెల్లి: టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీని గురువారం ఉపాధ్యాయులు క్రాంతికుమార్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా బి నారాయణ, అధ్యక్షుడిగా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు, కోశాధికారిగా ఏ ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా ఎండీ రుక్నుద్దీన్, కరుణాకర్, సుశీలలను, కన్వీనర్‌గా నరేందర్, కోకన్వీనర్‌గా చంద్రమౌలిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

క్లాస్‌మేట్ క్లబ్‌కు విరాళం

నాగర్‌కర్నూల్‌రూరల్: క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహించేందుకు తనవంతు ఆర్థికసాయంగా వాస రాఘవేందర్ రూ.లక్ష విరాళాన్ని సమకూర్చగా ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి గురువారం క్లాస్‌మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు పోళ్ల శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ క్లాస్‌మేట్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్‌లు కావలి శ్రీనివాసులు, రాజుకుమార్‌రెడ్డి, సునేంద్ర, బొడ్డు పాండు, కొండానాగేష్, పకీరయ్యగౌడ్, బొనగాల నాగయ్య, పోలెపల్లి చంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి ఆర్థికసాయం

కల్వకుర్తిరూరల్: వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి ఆకాంక్షకు గురువారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ మేరకు గురువారం పట్టణానికి చెందిన పారిశ్రామిక వేత్త జూలూరు రమేష్ బాబు సతీమణి రాజేశ్వరి జన్మదినం సందర్భంగా నగదు అందించారు. క్లాస్‌మేట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి నిరంతరం పాటుపడుతామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి సాయిబాబా, జిల్లా ప్రతినిధులు శ్రీధర్, కృష్ణయ్య, రాఘవేందర్, శోభన్‌బాబు, లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు సామూహిక వ్రతాలు

కందనూలు: జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ సమీపంలో గల పురాతన హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 11:00 గంటలకు సామూహిక హనుమత్ వ్రతం నిర్వహిస్తున్నట్లు గణేష్ బృందం అధ్యక్షుడు ఎలిమె ఈశ్వరయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శివాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం ప్రత్యేక అభిషేకాలు, ఆకుపూజ నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

టాలెంట్ టెస్టులో విద్యార్థి ప్రతిభ

కొల్లాపూర్: జిల్లా స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో పట్టణంలోని గాంధీ హైస్కూల్ విద్యార్థి ప్రతిభ చాటాడు. పదో తరగతి విద్యార్థి కే.వెంకటేష్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాడు. వెంకటేష్‌ను పాఠశాల హెచ్‌ఎం శోభారాణితోపాటు ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అతనికి అవసరమైన తోడ్పాటు అందిస్తామని వారు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్‌రాజు, అర్జున్‌గౌడ్, కృష్ణ, ప్రవీణ్ కుమార్, భాస్కర్, సుదర్శన్, అనిత, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

మందకృష్ణ మాదిగకు మతిభ్రమించింది

మన్ననూర్: మందకృష్ణ మాదిగకు మతిభ్రమించిందని అన్ని విషయాలలో తలదూర్చి ఇష్టానుసారంగా మాట్లాడడం మానుకోవాలని కళాకారుల సంఘం సభ్యుడు అనిల్ కుమార్ హితవు పలికారు. గురువారం స్థానికుల విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కళారంగంలో విశిష్ట సేవలు అందించిన కళాకారులను ప్రభుత్వం గుర్తించి వారికి 300 గజాల స్థలం, రూ.కోటి, తామరపత్రం నజరానాగా ప్రకటించిందన్నారు. ఇందులో కూడా కులాల ప్రస్తావన లేవనెత్తి ఆయన కులపిచ్చిని బయటపెట్టారన్నారు. అన్ని విషయాలలో కులాలను చూడటం ఆయన అవివేకానికి నిదర్శమన్నారు. ఇప్పటికైనా కళాకారులకు గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థిని ప్రతిభ

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన గువ్వల నందీశ్వరి కల్యాకుర్తిలో గణిత ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షల్లో చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో 3వ స్థానం సాధించింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రతిభా పరీక్షకు ఎంపిక అయినట్లు హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థినిని అభినందించారు. గణిత ఉపాధ్యాయుడు మురళి, మోహనచార్యులు, కరుణశ్రీ, శ్రీనివాసులు, పీఈటీ భాస్కర్ ఉన్నారు.

సీఎం కప్ పోటీలు ప్రారంభం


ఉప్పునుంతలలో క్రీడాకారులతో ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎస్‌ఐ వెంకటరెడ్డి

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలను గురువారం ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎస్‌ఐ వెంకటరెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్ తదితరులు ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌తో పాటు అథ్లెటిక్ పోటీలను నిర్వహించి విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, పీఈటీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలోని తెలంగాణ క్రీడా మైదానంలో సీఎం కప్ క్రీడలు కొనసాగుతున్నాయి. గురువారం ఖోఖోలో నాలుగు టీమ్‌లు పాల్గొనగా తాడూరు, నాగదేవపల్లి, మేడిపూర్, శిర్సవాడ గ్రామాలకు చెందిన టీ మ్‌లు పాల్గొన్నాయి. ఖోఖోలో తాడూరు జట్టు నిలిచాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీఓ బ్రహ్మచారి కార్యక్రమంలో మాట్లాడుతూ క్రీడలతో శరీరధారుడ్యంతో పాటు సోదరభావం పెరుగుతుందన్నారు, గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో పీఈటీలు నిర్మల, శేఖర్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్ అవరణంలో గురువారం సీఎం కప్ క్రీడా పోటీలను మండల ప్రత్యేక అధికారి ఖాజా నజుమ్ అలీ, కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నాయకులు సంజీవ్‌కుమార్, వెంకటయ్యగౌడ్, కృష్ణముదిరాజ్, ఎర్రశ్రీను, రమేష్, తిరుపతిరెడ్డి, అలీ, ఎంపీడీఓ సత్యపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీధర్, కార్యదర్శి గిరి, పీఈటీలు తదితరులు ఉన్నారు.


తెలకపల్లిలో..

తెలకపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సీఎం కప్ ఆటల పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండల ప్రత్యేక అధికారి రాంలాల్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయికి పోటీలకు ఎంపిక చేశారు. ఫిజికల్ డైరెక్టర్లు పర్వతాలు, శ్రీనివాసులు, వెంకటేష్, బాలయ్య, జ్ఞానేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షలు మంజూరు



వెల్దండ: మండలంలోని రాచూర్ ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధుల నుంచి రూ.5 లక్షల మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు గున్నేల శ్రీనివాసులు తెలిపారు. గురువారం నిధులకు సంబంధించిన ప్రొసిడింగ్‌ను ముదిరాజ్ సంఘం నాయకులకు అందజేశారు. ముదిరాజ్ భవనాన్ని నాణ్యతగా చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కమలయ్య, రమేష్, వెంకటేష్, శ్రీశైలం, చంద్రయ్య, కాశన్న, బాలకిష్టయ్య, వెంకటయ్య, రాజు, కుమార్, శ్రీనివాస్, జంగయ్య, కృష్ణయ్య, ఆనంద్,నవీన్ తదితరులు ఉన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

లింగాల: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయం, మండల పరిధిలోని జీల్గుపల్లితండా, జీల్గుపల్లి ప్రాథమిక పాఠశాలలను గురువారం ఎంఈఓ బషీర్ అహ్మద్ ఆకస్మిక తనఖీ చేశారు. ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అపార్ ఐడీ కోసం తల్లిదండ్రుల సమ్మతితో విద్యార్థులకు ఇవ్వాలని హెచ్‌ఎంలకు సూచించారు. సమయ పాలన పాటించాలని కోరారు. విద్యార్థుల సామర్థ్యాలను ఎంఈఓ పరిశీలించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు



నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి 76వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డిని పూల మాల, శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వీట్లను పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకుడు కొండ నాగేష్, నాయకులు బండారు శ్రీనివాస్‌రెడ్డి, కావలి శ్రీను, హబీబ్, కర్నాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

తిమ్మాజిపేట: మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. వెంకట్రామ్‌రెడ్డి, మల్లయ్యగౌడ్, ఉస్మాన్, లక్ష్మీనారాయణ, మాదవ్, రవుఫ్, ముబారక్, వరుణ్, ఎల్లారెడ్డి, దామోదర్, ఆనంద్‌చారి, మల్లేష్, రమేష్, సేవాగ్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో పొట్టేళ్లు మృతి

కొడేరు: మండల కేంద్రానికి చెందిన రవీందర్ రెడ్డి గొర్రె పొట్టేళ్లను బుధవారం రాత్రి ఇంటి ఎదుట ఉంచి నిద్రించారు. అర్ధరాత్రి దాడి చేయడంతో అక్కడిక్కడే మృతి చెందాయి. దాడిలో రెండు గొర్రె పొటేళ్లతో పాటు రెండు కోడి పుంజులను చంపివేశాయి. దాదాపు రూ.30 వేల వరకు నష్టం జరిగినట్లు యాజమాని రవీందర్ రెడ్డి తెలిపారు.

తొలగనున్న తాగునీటి కష్టాలు

కొల్లాపూర్ రూరల్: మున్సిపాలిటీలోని 5వ వార్డులో నివాసం ఉంటున్న ఐదు కుటుంబాల వారికి ఇప్పటివరకు తాగునీటి నల్లా కనెక్షన్ లేదు. నీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహముదా బేగం స్పందించి సొంత ఖర్చులతో మంత్రి జూపల్లి సహకారంతో ఐదు కుటుంబాల వారికి సమీపంలో ఉన్న ఈదమ్మ బావి నుంచి తాగునీటి సరఫరాకు సంబంధించిన పనులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ పాషా, తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే


గుడిపల్లిలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్న అధికారులు

నాగర్‌కర్నూల్‌రూరల్: పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తునట్లు డిప్యూటీ సీఈఓ గోపాల్‌నాయక్ పేర్కొన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లను ఆయన గురువారం పరిశీలించారు. వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కోటేశ్వర్, ఎంపీఓ భరత్‌కుమార్, సెక్రెటరీ సంధ్యారాణి, డిప్యూటీ సీఈఓ పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని పోతేపల్లిలో గురువారం అధికారులు ఇంటింట ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని కార్యదర్శి మోతీలాల్ పేర్కొన్నారు. గతంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటమ్మ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

రుణమాఫీపై అధికారుల నిర్లక్ష్యం


మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా

వెల్దండ: రుణమాఫీపై అధికారుల నిర్లక్ష్యం తగదని కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సింగిల్ విండో బ్యాంక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్నా అధికారుల అలసత్వంతో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. 1700 మంది రైతులకు కేవలం 300 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందన్నారు. మిగిలిన 1400 మంది రైతులకు బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం చేయడంతో ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతాలను తప్పులు చేశారని ఆరోపించారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బ్యాంక్ వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు సంజీవ్‌కుమార్‌యాదవ్, వెంకటయ్యగౌడు, రైతులు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ ముదిరాజ్, ఎర్రశ్రీనుముదిరాజ్, అలీ, పంతునాయక్ తదితరులు ఉన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు ఆర్ శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం కార్మికులకు రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య డిమాండ్ చేశారు. గురువారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఎర్రజెండా పార్టీ ఆధ్వర్యంలో మహా ఉద్యమాన్ని నడిపించాల్సిన ఆవశ్యకత ఉందని అందుకోసం ఈ నెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలు చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయా జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, హమాలీ సంఘం టౌన్ నాయకులు రాధకృష్ణ, పేయింటర్ సంఘం నాయకులు శివశంకర్, జయశ్రీ, శిరీష, వసంత, కృష్ణవేణి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

దళితులకు రక్షణ కల్పించాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: దేశంలో దళితులకు రక్షణ కల్పించాలని అఖిల జాతీయ దళిత హక్కుల ఉద్యమం జిల్లా అధ్యక్షుడు(డీహెచ్‌పీఎస్) కొమ్ము భరత్, కార్యదర్శి బండి లక్ష్మీపతి ఆరోపించారు. గురువారం స్థానిక లక్ష్మణాచారి భవనంలో నిర్వహించిన అఖిల జాతీయ దళిత హక్కుల ఉద్యమం రెండో జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులకు రక్షణ కరువైందని, అమానవీయమైన దాడులు జరుగుతున్నాయని, దౌర్జన్యాలు పెరిగాయని, లైంగిక దాడులు అధికం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అంబేడ్కర్ అభయహస్తం పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 5, 6, 7 తేదీలలో ఖైరతాబాద్, మోక్షగుండం, విశ్వేశ్వరయ్య భవనంలో నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నపాగ శ్రీనివాసులు, కొత్త బాలు, జిల్లా నాయకులు ఉశ, కొమ్ము వెంకటయ్య, కృష్ణయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి కోసం గాలింపు


నల్లమల అటవీ ప్రాంతంలో గాలింపులో పాల్గొన్న సీఐ, అటవీ శాఖ సిబ్బంది, చెంచులు

లింగాల: నల్లమల ప్రాంతంలో అదృశ్యమైన చెంచు నిమ్మల శంకర్ ఆచూకీ కోసం అచ్చంపేట సీఐ రవీందర్ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది, చెంచులు గురువారం అటవీ ప్రాంతంలో గాలించారు. మూడు నెలల కిందట మండలంలోని ఎర్రపెంటకు చెందిన నిమ్మల శంకర్ తన స్నేహితుడు కృష్ణతో కలిసి సెప్టెంబర్ 28న అటవీ ప్రాంతానికి వెళ్లి తిరిగి రాలేదు. ఇప్పటికే నిమ్మల శంకర్ ఆచూకీ కోసం పలుమార్లు పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది, చెంచులు అటవీ ప్రాంతంలో గాలింపులు నిర్వహించిన వ్యక్తి ఆచూకీ తెలువలేదు. చివరకు డ్రోన్ సహాయంతో వెతికినా ఎలాంటి ఫలితం కనిపించ లేదు. వెంట వెళ్లిన స్నేహితుడిపై చెంచులు అనుమానాలు వ్యక్తం చేయడంతో అదృశ్యమైన వ్యక్తి వివరాలు తెలుపుతానని చెప్పడంతో ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కృష్ణను వెంట తీసుకొని అచ్చంపేట సీఐ ఆధ్వర్యంలో అడవిని జల్లెడ పట్టారు. కాని ఎలాంటి ఫలితం దక్కలేదు. వారి వెంట బీజేపీ మండల అధ్యక్షుడు సతీశ్వరం, అప్పాపూర్ మాజీ సర్పంచు బాలగురువయ్య, చెంచు నాయకుడు సన్నయ్య, చెంచులు పాల్గొన్నారు.

ఎంపీ డీకే అరుణను కలిసిన శివకుమార్


డీకే అరుణతో శివకుమార్ తదితరులు

కల్వకుర్తిరూరల్: పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ గురువారం ఢిల్లీలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణను కలిశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో సామాజిక సేవలు అందిస్తున్న యువత కలిసి సంవిధాన్‌సంపోర్ట్ అనే బృందంగా ఏర్పడ్డాయి. ఈ బృందం సభ్యులు పార్లమెంట్ సభ్యులను పార్టీలకు అతీతంగా కలిసి తాము చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. తమ సేవలకు గుర్తింపు వచ్చిన విషయాన్ని వివరించడంతోపాటు దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎంపీకి వివరించారు. కార్యక్రమంలో మౌలి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కొడేరు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ రాఘవేంద్ర మాట్లాడారు.. పెండింగ్ వేతనాలు, ఇంక్రిమెంట్లు, హెల్త్ కార్డులు, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, అంజనయ్య, రాణి, పద్మ, బాలచంద్రుడు, ఉస్మాన్, శ్రీవల్లి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో మేలు

వెల్దండ: ఎస్సీ వర్గీకరణ చేయడంతో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ పేర్కొన్నారు. గురువారం మండలంలోని పెద్దాపూర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దాదాపుగా 30ఏళ్లుగా మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో నల్ల కండువాలను ధరించి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు గుర్తు చేసుకున్నారు. సుప్రీం కోర్టులో తీర్పు ఇవ్వడంతో ఏళ్ల కల సహకారమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు పోలే రాజు, వీరస్వామి, యాదగిరి, కిరణ్, రామస్వామి, ఎర్రయ్య, వెంకటేష్, శేఖర్ ఉన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల



వంగూరు: అచ్చంపేటలో ఈనెల 14, 15వ తేదీల్లో సీపీఎం మూడో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బాలస్వామి అన్నారు. గురువారం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకునేందుకు మహాసభలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ హాజరవుతారని పేర్కొన్నారు.

బాలల హక్కులను కాపాడుదాం

తెల్కపల్లి: బాలల హక్కులను కాపాడుదామని కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసులు కోరారు. గురువారం మండలంలోని ఆలేరు, పెద్దూరు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కైలాస్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు ఆధ్వర్యంలో బాలల హక్కులు కాపాడుదాం, పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు నిర్మూలిద్దామనే అంశంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చిన్నారులను వేధిస్తే 7 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడైన పిల్లల అక్రమ రవాణాకు గురైతే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు తెలపాలని కోరారు. కోనేరు సంస్థ కమిటీ మొబలైజర్ రజిత గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దకార్పాముల పాఠశాలలో మాక్ పోలింగ్



పెద్దకొత్తపల్లి: పెద్దకార్పాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాదిరి గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించినట్లు హెచ్‌ఎం జియోద్దీన్ తెలిపారు. సర్పంచ్‌గా రాజశేఖర్, వార్డు సభ్యులుగా మల్లేష్, మహాలక్ష్మీ, హారిక గెలుపొందారు. గెలిచిన వారికి ధ్రువపత్రాలను అందజేశారు. ఈ మేరకు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏవిధంగా జరుగుతాయో ప్రత్యక్షంగా విద్యార్థులు తెలుసుకునేవిధంగా ఎన్నికలు నిర్వహించారు. ఓటు వేసేవిధానం తదితర వాటిని విద్యార్థులచేత చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, స్వామి, శివలింగం, దేవలక్ష్మీ, దయాకర్‌రెడ్డి, మానస పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అవగాహన

అచ్చంపేట రూరల్: రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు గురువారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మధుసూదన్‌గౌడ్ మాట్లాడుతూ... గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు.

ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రిమాండ్

చారకొండ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో జరిగిన అవకతవకలకు సంబంధించి ఓ టెక్నికల్ అసిస్టెంట్‌పై కేసు నమోదు చేసి రిమాండ్ తలించినట్లు ఎస్‌ఐ శంషోద్దిన్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉపాధి హామీలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన సంపత్ కుమార్ 2020 సంవత్సరానికి ముందు రూ.6.50 లక్షలు అక్రమాలకు పాల్పడ్డాడు. 2023 నవంబర్‌లో అప్పటి ఎంపీడీఓ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుడిని గురువారం అచ్చంపేట కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రైతు కమిషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



వంగూరు: రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని గురువారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్‌రావు కలిసి సన్మానించారు. రైతు సమస్యలను కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఓ తనిఖీ

తిమ్మాజిపేట: మండల పరిధిలోని మరికల్‌లో గురువారం మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ ఫర్టిలైజర్ షాపును పరిశీలించారు. దుకాణంలో ఏఏ రకాల ఎరువులు ఉన్నాయి, ఎరువుల ధరలు, క్రిమి సంహారక మందుల వివరాలు విధిగా బోర్డుపై రాసి ఉంచాలని ఏఓ షాపు యజమానికి సూచించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బల్మూర్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గురువారం ఇందిరమ్మ ఇల్లు నమూనా భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వంత గృహాలు లేని పేదలకు ఇళ్లు కేటాయిస్తామన్నారు. పారదర్శకంగా అర్హులను గుర్తించి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రాంప్రసాద్‌గౌడ్, ఎంపీడీఓ రాఘవులు, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది మందికి రిమాండ్

తిమ్మాజిపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో ఈ నెల 21న గ్రామానికి చెందిన రేవతమ్మపై అదే గ్రామానికి చెందిన కొందరు దాడి చేశారు. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు గ్రామానికి చెందిన 8 మందిపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

పాల బిల్లులు చెల్లించాలి



వెల్దండ: రెండు నెలలు పాల బిల్లులు అందడం లేదని పెండింగ్ ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ గురువారం తిమ్మినోనిపల్లి, కొత్త విజయ డెయిరీ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, శ్రీనుయాదవ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర విజయడెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు ఎం. నరేందర్‌రెడ్డి, ఎండీ చంద్రశేఖర్‌రెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులకు సకాలంలో పాల బిల్లులు చెల్లించాలని కోరారు.

కల్వకుర్తిరూరల్: పాడి రైతులకు పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి సలహాదారుడు ఎం.నరేందర్‌రెడ్డిని గురువారం పాడి రైతులు కోరారు. కల్వకుర్తి విజయ డెయిరీ చైర్మన్ రాచమొల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎం నరేందర్‌రెడ్డితోపాటు విజయ డెయిరీ ఎండీని వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బియ్యం వితరణ

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎస్‌పీవీ గుప్తా వృద్ధాశ్రమానికి సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్‌నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ గుణం కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్‌మహమ్మద్, యాదగిరి, కోశాధికారి ఆనంద్, సుకుమార్, సంధ్యారాణి పాల్గొన్నారు.